సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 12 మే 2024 | పేజీలు 9

# ఎవరు అభివృద్ధి చేశారో

## రాప్తాడు ప్రజలు గమనించండి..

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను దహనం చేసిన సునీత...

ఇన్ని రోజులు మీరు చేసిన దురాగతాలు చాలు ...

**చివరి రోజు ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు...**

**మీ భూములకు రక్షణ లేని చట్టాన్ని జగన్ తీసుకొచ్చారు..**



**రామగిరి మేజర్ న్యూస్:** 2014 నుంచి 2019వరకు నా పాలన చూశారు.. 2019 నుంచి ఇప్పటి వరకు ప్రకాష్ రెడ్డి పాలన కూడా చూశారు... మీకు ఎవరు న్యాయం చేశారు.. ఎవరు అభివద్ధి చేశారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సొంత మండలమైన రామగిరి ప్రాంతంలో

మిగతా 3లో




# ష్.. గప్‌చుప్..

ముగిసిన ప్రచార పర్వం.. మూగబోయిన మైక్‌లు..

జోరందుకున్న పైకం పంపకాలు

జోష్ నింపిన పార్టీ అధినేతల ప్రచారాలు..

పేలిన డైలాగులు.. సవాళ్లు ప్రతి సవాళ్లు..

14 వరకు సెక్షన్ 144 అమలు...

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని మేధావుల పిలుపు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

దాదాపు 50 రోజులపాటు సాగిన ప్రచార పర్వం శనివారం సాయంత్రం ముగిసింది. మండుటెండలో భానుడి ప్రభావాన్ని సైతం తట్టుకొని అభ్యర్థులు కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారం నేపథ్యంలో వైసిపి, కూటమి అభ్యర్థుల మధ్య డైలాగులు పేలాయి. సవాళ్లు ప్రతి సవాళ్లతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు.

ఐదేళ్లలో తాము చేసిన సంక్షేమాన్ని వైసిపి వివరిస్తే... అభివృద్ధి వైఫల్యాలను కూటమినేతలు ప్రధాన అజెండాగా ముందుకెళ్లారు. చంద్రబాబు సూపర్ 6 పథకాలను కూటమి అభ్యర్థులు ప్రజల్లోకి తీసుకెళ్లగా.. నవరత్నాల వల్ల కలిగిన లబ్ధిని వైసిపి అభ్యర్థులు చెప్పుకొచ్చారు. సార్వత్రిక ఎన్నికలకు ఒకరోజు మాత్రమే వ్యవధి ఉండడంతో ఎన్నికల కమిషన్ ప్రచార పర్వానికి ముగింపు పలకడంతో మైక్ లు మూగబోయాయి.

**జోరందుకున్న పైకం పంపకాలు..**

ఓటుకు నోటు ప్రజాస్వామ్యానికి చేటు అంటూ మేధావులు ఓవైపు గగ్గోలు పెడుతున్నా... ఏ నియోజకవర్గంలో చూసినా పైకం పంపకాలు

03 పేజీలో

# ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి. వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, ఎన్నికలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికలపై సిపిఎఫ్ కమాండెంట్‌లతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో సిపిఎఫ్ కమాండెంట్లకు కేటాయించిన విధులు, వారి పాత్ర ముఖ్యమైనదన్నారు. జిల్లాలో ఎన్నికల కోసం పలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీఏపీఎఫ్ బలగాలను నియమించడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలను సజావుగా నిర్వహించాల న్నారు. పోస్ట్ పోల్ వైలెన్స్ ఎక్కడా కూడా జరగకుండా చూడాలని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల పకడ్బందీ బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

02

ఎన్నికల వేళ...

# జిల్లా పోలీసుల పటిష్ట చర్యలు



ఎలాంటి ఆధారాలు లేని నగదు, బంగారు, వెండి ఆభరణాలకు సంబంధించి సీజ్ చేసిన వస్తువుల విలువ రూ. 37.64 కోట్లు

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన, భరోసా... అక్రమాలకు తావులేకుండా నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్‌లు... గ్రామసభలు... వాహనాల తనిఖీలు, పల్లెనిద్రలు చేశామన్నారు. కర్నాటక సరిహద్దుల్లో లోతుగా నిఘా... చెక్ పోస్టుల ద్వారా 24/7 తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, అంతర్ జిల్లా చెక్ పోస్టులు, డైనమిక్ చెక్ పోస్టులు నిర్వహిస్తు లిక్కర్, డబ్బు, ఎన్నికల తాయిలాలకు సంబంధించిన సామాగ్రి అక్రమ రవాణా జరుగకుండా అడ్డుకట్ట వేశామన్నారు. ఎన్నికల వేళ అక్రమాలకు

మిగతా 3లో



సంక్షేమ పథకాలు మీ ఇంటి వద్దకే రావాలంటే

# వైసీపీ ప్రభుత్వం రావాలి

జగన్ సీఎంగా ఉంటేనే ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కొనసాగింపు

మంచి చేస్తున్న ప్రభుత్వానికి అందరూ అండగా నిలవండి

రోడ్ షోలో : వైఎస్ఆర్సిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ పిలుపు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :**

పదవులు అనేవి అధికారం చలాయిం చడానికి కాదని, ప్రజ లకు సేవ చేయడా నికేనని వైయస్సార్సీపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మాక్బూల్ తెలిపారు. రానున్న ఎన్ని కల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను ఆశీర్వ దించాలని కోరారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన శనివారం ఆయన కదిరి పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ మక్బూల్ మాట్లాడుతూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి అందరూ అండగా

02



## కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాల గుండ్ల శంకర్ నారాయణని గెలిపించండి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా పిలుపు

04



చివరి రోజు కూడా

## ఆగని వలసలు

ఓటు రూపంలోనే బుద్ధి చెప్పాలని పరిటాల సునీత పిలుపు

08



## తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని

04



## బీసీల ఆత్మీయ సదస్సు...

### కూటమి అభ్యర్థులను గెలిపించాలని.. జనసేన జయరాం రెడ్డి విజ్ఞప్తి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో బీసీల ఆత్మీయ సమావేశం స్థానిక రాంనగర్ యాదవ కళ్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే... కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంబిక లక్ష్మీనారాయణ, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వ స్థాపన ద్వారానే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## శెట్టూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు శెట్టూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన ములకలేడు, పెరుగుపాల్యం, పర్లచేడు ఖైరేవు, బోచ్చుపల్లి, ఐదు కల్లు గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శెట్టూరు ఎమ్మార్వో ఆధ్వర్యంలో శెట్టూరు ఎస్సై ఎస్ రాంభూపాల్ మరియు సాయుధ బలగాలతో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మళ్లీ చోరీ

### సెల్ ఫోన్ ఎత్తుకెళ్లిన దుండగులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పట్టపగలే బ్యాటరీలు స్టెప్నీలను ఎత్తుకెళ్లిన దుండగులు తమ చోరీల పరంపరను శనివారం కూడా కొనసాగించారు. గార్లదిన్నె మండలం కల్లూరు ప్రాంతానికి చెందిన అలీ బాషా అనే వ్యక్తి తన భార్య ప్రసవం కోసం రావడంతో ఆమెకు తోడుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి శుక్రవారం తెల్లవారుజామున చేరుకున్నాడు. ప్రసవం అనంతరం శుక్రవారం రాత్రి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న గైనిక్ వార్డు సమీపంలో అతను పడుకున్నాడు. తెల్లవారుజామున చూసుకుంటే తన సెల్ ఫోన్ ను ఎవరో గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపరను ఆపే వారే లేరా అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతిరోజు చోరీలు జరుగుతున్న అధికార యంత్రాంగం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్ధం.

## ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ ద్వారా పోలింగ్ కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను, ఎన్నికల ప్రక్రియను వివరించారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలోనూ 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని, పోలింగ్ బూత్ ఆవరణంలో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఏపీఎఫ్ బలగాలతో పాటు క్విక్ రెస్పాన్స్ టీమ్లు మరియు ఫ్లయింగ్ స్క్వాడ్లు వారికి కేటాయించిన ప్రాంతాలలో తిరుగుతుంటారని, ఎక్కడైనా సమస్యలు ఉన్నా వారికి తెలిపితే వారు అక్కడికి వచ్చి పరిస్థితిని త్వరగా నియంత్రించేందుకు వీలవుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రొబెషనరీ ఐపీఎస్ అధికారులు మాధవ్ ఉపాధ్యాయ్, ప్రశాంత్ రాజ్, అభిషేక్ కుమార్ యాదవ్, రుహాని, శైలజ, భూషరబాను, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, సిపిఎఫ్ కమాండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ఒకరోజు ముందు.. జనసేనలోకి వంద మంది చేరిక...

### ఎన్టీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

### జనసేన జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన వంద మంది యువత శనివారం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు ఆధ్వర్యంలో చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు కాపు బలిజ సంక్షేమ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు మహాలక్ష్మి పాల్గొన్నారు. ఎన్నికలకు ఒకరోజు మాత్రమే ఉన్నప్పటికీ జనసేన పార్టీలోకి వంద మందికి పైగా యువత చేరడం శుభపరిణామమన్నారు. శింగనమల నియోజకవర్గంలో ఎన్టీయే కూటమి అభ్యర్థి బండారు శ్రావణీ విజయానికి ఇదే సంకేతమని వారు పేర్కొన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన కార్యకర్తకు మహిళా నాయకురాలు మహాలక్ష్మి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం టీడీపీ అభ్యర్థి తరపున రేకులకుంట గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో జనసేన



నాయకులతోపాటు పార్టీలోకి చేరిన యువత సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధ్వంసక వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని, కూటమి అభ్యర్థులైన ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన అనంతపురం నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నాయకులు తిరుపతయ్య, లక్ష్మీపతి, రాజు, రవి, సాయి వెంకటపతి, మంజునాథ్, రాయల మురళి, బాలు యాదవ్, ప్రదీప్, ఓం సాయి చక్రవర్తి, అజయ్, గురు సాయి, అభి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమణమూర్తి, నారాయణ స్వామి యాదవ్, సాకే రామకృష్ణ, మాజీ సర్పంచ్ శేషు, మల్లికార్జున, రామాంజనేయులు, నరసింహులు, రుషింగులు రాయల్, నాగభూషణ రాయల్, చెన్నకేశవులు, నల్లప్ప, మల్లి, భోజరాజు, అనిల్ యాదవ్, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులారా.. ఆలోచించి ఓటేద్దాం...

### టీడీపీ వాణిజ్య విభాగం నాయకులు చెక్కా నాగేంద్ర



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆర్యవైశ్యులకు గతంలో అత్యున్నత పదవి రాజ్యసభ ఎంపీ, ఎమ్మెల్సీ, ఐదేళ్ల మంత్రి పదవి.. ఇలా మరెన్నో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు ఇచ్చి ఆర్యవైశ్యులకు గౌరవం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని, కావున ఆర్యవైశ్యులు ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని టీడీపీ వాణిజ్య విభాగం నాయకులు చెక్కా నాగేంద్ర అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో సైతం టీడీపీ మేనిఫెస్టోలో తగు ప్రాధాన్యత ఆర్యవైశ్యులకు కల్పించిందన్నారు. మన వ్యాపారాలు ధైర్యంగా చేసుకోవాలన్నా.. మన ఆస్తులకు భద్రత ఉండాలన్నా ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు మేలుకొని ఎన్డీయే కూటమి అభ్యర్థికే ఓటును వేయాలని చెక్కా నాగేంద్ర విజ్ఞప్తి చేశారు.

## రేపు ఏఆర్టీ కేంద్రానికి సెలవు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన ఏఆర్టి కేంద్రానికి సెలవు గా ప్రకటించడం అయినదని ఏఆర్టి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 13వ తేదీన పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఏ ఆర్ టి కేంద్రానికి సెలవు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రోగులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## ప్రభుత్వ వాహనాలను తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా అధికారుల ఆదేశాలు మేరకు ప్రభుత్వ వాహనాలను శనివారం అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బెలుగుప్ప స్థానిక పోలీస్ స్టేషన్లో, తహసిల్దారు కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వాహనాలలో నగదును తరలించకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీవో సుబ్బరాజు, ఎస్ఐ శివ విస్తరణ అధికారి దామోదర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు మీ ఇంటి వద్దకే రావాలంటే

## వైసీపీ ప్రభుత్వం రావాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నిలవాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ఇప్పుడు అంది స్తున్న సంక్షేమ పథకా లన్నీ మరింత మెరుగ్గా మీ ఇంటి వద్దకే అందుతాయని స్పష్టం చేశారు. మరో 2 రోజుల్లో మీరు వేసే ఓటు ఐదేళ్లు తాము సేవకులుగా పని చేసే అవకాశం ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసు కోవాలని పిలుపు నిచ్చారు. వైసీపీ అధికారంలో ఉంటే కదిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలోకి వెళ్తుందని చెప్పారు.

### మేనిఫెస్టో మాయం చేసిన ఘనుడు చంద్రబాబు

టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి 2014లో అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోను కూడా మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని వైయస్సార్సీపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి నవరత్నాల పేరుతో హామీలు ఇచ్చి ఈ ఐదేళ్లలో 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌దని తెలిపారు. ఆనాడు ప్రజలకు మేలు చేసే విషయంలో కూటమి వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రానికి మోదీ అన్యాయం చేశారంటూ విడిపోయిన చంద్రబాబు..ఈ రోజు మళ్లీ అధికారం కోసం మాత్రమే కూటమిగా జతకట్టారని తెలి పారు. చంద్రబాబు వంటి కుట్రదారుడిని ప్రజలు నమ్మొద్దని పిలుపునిచ్చారు.

### ముస్లిం రిజర్వేషన్లకు సీఎం జగన్ హామీ

వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని మక్బూ ల్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూట మి అధికారంలోకి రావడానికి కులాలు, మతాలను రెచ్చగొడు తున్నారని మండి పడ్డారు. సాక్షాత్తూ మోదీ, అమిత్ షా, కిషన్‌రెడ్డి వంటి వాళ్లు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెబుతుంటే చంద్రబాబు నోరు విప్ప డం లేదని విమర్శించారు. కదిరి నియోజ కవర్గంలో ప్రశాంత వాతావరణం ఉండాలంటే మరోసారి వైఎస్ ఆర్‌సీపీని ఆదరిం చాలని మక్బూల్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పరికి సాధిక్ భాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, మైనార్టీ నాయకుల సాదత్ అలీఖాన్, పట్టణ కౌన్సిలర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను ఓట్లు అడుగుతున్న వైసిపి నాయకులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కళ్లెం గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వైసిపి అభ్యర్థిని గెలిపించాలని కళ్లెం సురేష్ నాగరాజ్ కూలీలను ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా నాగరాజు సురేష్ మాట్లాడుతూ రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని ఆదరించి మీ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని ఉపాధి కూలీలను అడిగారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల పటిష్ట చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

అడ్డుకట్ట వేసేందుకు ఆయా పోలీసులతో పాటు ఎస్ఎస్‌టి బృందాలు, ఎఫ్ ఎస్ టి బృందాలు రంగంలోకి దింపాం అని తెలిపారు. ఇతర రాష్ట్రాల మద్యం, నాటు సారా నియంత్రణలపై ప్రత్యేక దృష్టి... ఉక్కుపాదం మోపారు. ఎలాంటి ఆధారాలు లేని నగదు, బంగారు, వెండి ఆభరణాలకు సంబంధించి సీజ్ చేసిన వస్తువుల విలువ రూ. 37.64 కోట్లు (నాన్ బెయిలబుల్ వారంట్లు ) అమలు పరిచినవి = 234 జిల్లాలో లైసెన్స్ ఆయుధాలు 734 ఉండగా... ఇందులో 658 ఆయుధాలు డిపాజిట్ చేయించారు. మిగితా 76 కూడా బ్యాంకులకు సంబంధించి సెక్యూరిటీ సిబ్బందివే...ఈ ఏడాది నుండీ ఇప్పటి వరకు రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు, పాత కేసుల్లోని నిందితులు, కిరాయి హంతకులు, తదితరులకు సంబంధించి చేసిన బౌండోవర్లు = 11,061నాటుసారాకు సంబంధించి నమోదైన కేసులు = 92, సీజ్ చేసిన నాటు సారా = 1048 లీటర్లు నాటు సారా తయారీలో ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేసిన కేసులు నమోదు = 05, ఈకేసుల్లో ధ్వంసం చేసిన బెల్లం ఊట లీటర్లలో = 13,990 ఇతర రాష్ట్రాలకు సంబంధించి నమోదైన మద్యం కేసులు = 550, ఈ కేసుల్లో సీజ్ చేసిన టెట్రా పాకెట్లు మరియు మద్యం బాటిళ్లు లీటర్లలో = 4,621 కేసుల నమోదు = 312, ఈ కేసుల్లో సీజ్ చేసిన మద్యం బాటిళ్లు లీటర్లలో = 1101 ఉల్లంఘనలపై నమోదు చేసిన కేసులు = 26ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళున్న నగదును సీజ్ చేసినవి = రూ 9,32,86,381/ ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న బంగారు, వెండి ఆభరణాలు సీజ్ చేసిన = రూ. 27,37,48,152/-

**ఎన్నికల తాయిలాలకు సంబంధించి**
**సీజ్ చేసిన వస్తువుల విలువ = రూ. 10,23,968/-**

### స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి: జిల్లా ఎస్పీ

ఈనెల 13 వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా చట్టబద్ధంగా మెలగాలని పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం 6 గంటలకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిందన్నారు. ఈరోజు సాయంత్రం 6 గంటల నుండి మే 13 సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు 48 గంటలపాటు జిల్లాలో ఎక్కడ ఎవరు ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. ఎన్నికల కమీషన్ డ్రైడే ప్రకటించడంతో శనివారం సాయంత్రం నుండే మద్యం దుకాణాలు బంద్ చేయించామన్నారు. పోలింగ్ ప్రక్రియ నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఐదుగురికి మించి గుమిగూడరాదన్నారు. ఎన్నికల వేళ ఏవైనా సమస్యలు ఉంటే డయల్- 100 లేదా జిల్లా పోలీస్ ఎన్నికల విభాగం ఫోన్ నంబర్ 9392918293 కు తెలియజేయాలని... రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ పౌరుడు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## ఆకుల రాఘవేంద్ర
# ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

జై భారత్ పార్టీ అనంతపురం అర్బన్ అసెంబ్లీ అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర ఎన్నికల ప్రచారానికి నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శనివారం పలు డివిజన్లో, వ్యాపార దుకాణాల వద్ద ఆకుల రాఘవేంద్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల్లో బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ నీతి నిజాయితీ గల సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ జై భారత్ పార్టీ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, నేను గత 20 సంవత్సరాలు పైగా విద్యార్థి యువత సమస్యలపై అనేక విద్యారంగ సమస్యలపై వాటి పరిష్కారం కోసం పోరాటం చేసిన నన్ను రాజకీయాల్లో , ముఖ్యంగా ఓటర్లు బాగా ఆదరిస్తున్నారని ప్రచారం బాగా జరిగిందని తెలిపారు. నన్ను ఎంఎల్ఏ గా గెలిపించాలని అందరికీ అందుబాటులో ఉంటానని మీ సమస్య పరిష్కారమే తన అజెండా అని, ఆనంత నగర అభివృద్దే తన అభివృద్ధి అన్నారు.బాండ్ పేపర్ పై అనంతపురం నగర అభివృద్ధిపై మేనిఫెస్టో ను ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇతర పార్టీలకు దీటుగా రాష్ట్ర చరిత్ర లో జై భారత్ నేషనల్ పార్టీ దమ్ము ధైర్యంతో బాండ్ పేపర్ మీద మేనిఫెస్టో ముద్రించి ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాటరీ టార్చ్ గుర్తుకే ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

# ఎవరు అభివృద్ధి చేశారో

▸▸ మొదటి పేజీ తరువాయి

పర్యటించారు. రామగిరి మండలం కొత్తగాదిగకుంట, మాదాపురం, నసనకోట, ముత్యాలంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు మొత్తం తరలివచ్చి సునీతకు స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానం చాటుకున్నారు. రోడ్ షోతో పాటు ఇంటింటా తిరుగుతూ ఆమె ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నసనకోటలో జరిగిన ప్రచారంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరుణగరి జ్యోత్స్న పాల్గొన్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్న సమయంలో ఇది నా సొంత ప్రాంతం అని భావించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. కానీ ఇక్కడ కూడా గత ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డికి ఓటు వేశారన్నారు. ఇది నాకు బాధ కల్గించిందన్నారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేస్తే ఫర్వాలేదు కానీ.. ఇలా నేను అభివృద్ధి చేస్తే... ప్రకాష్ రెడ్డికి ఓటు వేయడమేంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని గెలిపించిన వైసీపీ నాయకులకు నేను ఒక్కటే అడుగుతున్నా.. ఈ ఐదేళ్లలో ఒక జానెడు రోడ్డు వేశాడా.. ఒక్క చెరువుకైనా నీరు ఇచ్చారా.. ఇలాంటి అంశాలపై ప్రకాష్ రెడ్డిని ఎందుకు నిలదీయరన్నారు. పైగా ప్రకాష్ రెడ్డి కర్ణాటక ప్రాంతం నుంచి జనాన్ని తీసుకొచ్చి.. ఇక్కడ రెచ్చిపోతున్నాడని మండిపడ్డారు. గతంలో మీ కుటుంబ సభ్యులు పరిటాల రవి దగ్గర చెంప దెబ్బతిన్న సంఘటన మర్చిపోవద్దని హెచ్చరించారు. మేము గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని కోరుకుంట్నున్నామని.. మీలాగా చిచ్చు పెట్టి రాజకీయాలు చేయడం మాకు రాదన్నారు. ఇన్ని రోజులు మీరు సాగించిన దురాఘతాలు అంతమవుతాయని.. జూన్ 4 నుంచి



ప్రకాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అవుతాడన్నారు.

### మీ భూములకు రక్షణ లేని చట్టాన్ని జగన్ తెచ్చాడు.. పరిటాల సునీత...

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాప్తాడు నియోజకవర్గంలో భూ దోపిడీలు సాగాయని.. ఇప్పుడు ఇలాంటివాటికి అదనంగా జగన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఈ చట్టం వస్తే ప్రకాష్ రెడ్డి సోదరులు లాంటి వారు చేసే దౌర్జన్యాలకు హద్దే ఉండదన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను ఆమె టీడీపీ నేతలతో కలిసి దహనం చేశారు. జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మన భూమి మనరెక్కల కష్టంతో సంపాదించిన భూమిని, తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమికి ఇతను రక్షణ కల్పించడం ఏంటని ప్రశ్నించారు. మన భూమి వారి దగ్గర పెట్టుకుని జిరాక్స్ పత్రాలు ఇస్తామంటున్నారని.. ఇది దేశ చరిత్రలో ఎక్కడైనా ఉందా అన్నారు. ఇన్ని రోజులు దౌర్జన్యాలతో చేసిన భూ దోపిడీ.. అధికారికంగా సాగుతుందన్నారు. అందుకే జగన్ రెడ్డికి ఓటు ద్వారా రైతులు అన్ని వర్గాల వారు బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.



## ఇచ్చిన డబ్బులు
# అడిగితే బెదిరిస్తున్నాడు

**-హైదరాబాద్ విశ్రాంత ఐఐటి అధికారి జగదీష్ ఆవేదన**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల క్రితం ఉరవకొండ నియోజకవర్గం గాలి మరల వ్యాపార కాంట్రాక్ట్ నిమిత్తం వాటా ఇస్తానని నమ్మించి 60 లక్షల రూపాయలు తీసుకొని కాంటాక్ట్ పనులు చేయడానికి అవకాశం ఇవ్వకుండా ఇచ్చిన 60 లక్షల రూపాయలు అడిగితే తమకు దిక్కు వచ్చిన వారికి చెప్పుకోపో అని బెదిరించి మోసం చేశారని హైదరాబాదుకు చెందిన దళిత కులానికి చెందిన ఇండియన్ టెలికాం సర్వీస్ ఐఐటి రిటైర్డ్ అధికారి జగదీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హోటల్లో విలేకరుల సమావేశంలో నిర్వహించి ఆయన మాట్లాడారు. తనకు న్యాయం చేయాలని గతంలో అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కంప్లైంట్ చేసామన్నారు. ఎస్పీ స్పందించి అనంతపురం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ కు రిఫర్ చేయగా అక్కడ పోలీసులు తమకు న్యాయం చేయలేదన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు స్పందించి ఉరవకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి నుంచి రావలసిన రూ.60 లక్షలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్ల రవికుమార్, హ్యూమన్ రైట్స్ నారాయణస్వామి లు మద్దతు గా మాట్లాడారు. దళిత ఐఐటి విశ్రాంత ఆఫీసర్ జగదీష్ కుమార్కు ఇవ్వాల్సిన 60 లక్షల రూపాయలు న్యాయ బద్ధంగా ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ష్...గప్‌చుప్..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆగలేదు. చాప కింద నీరులా లోలోపలే పంపకాలు సాగుతున్నాయి. పోలింగ్ డేకు ఒకరోజు మాత్రమే వ్యవధి ఉండడంతో ఈ పంపకాలు మరింత జోరందుకున్నాయి.

### జోష్ నింపిన పార్టీ అధినేతల ప్రచారాలు..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి టిడిపి బిజెపి జనసేన కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు ప్రచారాన్ని హోరెత్తించాయి. ధర్మవరంలో నిర్వహించిన ప్రజా గళంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పాటు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అలాగే అనంతపురం జిల్లా కేంద్రంలో చంద్రబాబు నాయుడు రోడ్డు షో నిర్వహించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభలో మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చివరి రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీల అధినేతలు ముఖ్య నాయకుల ప్రచారాలతో ఆయా పార్టీల శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారాన్ని నిర్వహించాయి.

### 14 వరకు సెక్షన్ 144 అమలు..

పారదర్శక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, సత్య సాయి జిల్లా ఎస్పి ఎస్ వి మాధవరెడ్డిలు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సమస్యత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నేటి నుండి 14వ తేదీ వరకు సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి.. మేధావుల పిలుపు..


ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మేధావులు పిలిపిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి నిర్మాణంలో భాగం కావాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో
# ఎన్నికలు నిర్వహిస్తాం...

**14వ తేదీ వరకు సెక్షన్ 144 అమలు...**

**రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు సహకరించారు...**

**సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి : సిఐ శివరాముడు**



కూడేరు, మేజర్ న్యూస్: స్వేచ్ఛ వాతావరణం లో 2024 సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటికే సమస్యత్మక గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్య పరిచామన్నారు. కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చి నిర్వహించామని, పోలింగ్ స్టేషన్లను సందర్శించామన్నారు. 14వ తేదీ వరకు సెక్షన్ 144 అమలులో ఉన్నందున ముగ్గురు నలుగురు కంటే ఎక్కువ మంది ఉండరాదు అన్నారు. ఓటు వేసిన తర్వాత ప్రజలు వారి పిల్లలకు వెళ్లాలని సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే ఎంతటి వారైనా వారి పీచమనస్తామని సీఐ శివరాముడు తనదైన శైలిలో హెచ్చరించారు.



### మెట్టుకు ఓటు వేస్తే వృథా అవుతుంది...

# నన్ను ఆదరించండి

### టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మెట్టు ఓ చవట, దద్దమ్మా, చేతకాని సన్యాసి ఓటువేస్తే ఆ ఓటు వృథానే, గుర్తించుకోండి. రాయదుర్గం దిశ, దశ మార్చేసత్తా నాకుంది, నన్ను గెలిపించండి, రాబోయే 5 ఏళ్లలో అభివృద్ధి ఏమిటో చూపిస్తా అంటూ రాయదుర్గం తెదేపా అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అన్నారు. కనేకల్లు మండలం ఎర్రగుంట, నల్లంపల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఏమిటో 2014-19 మధ్య 5ఏళ్ల పాలనలో దుర్గం వాసులకు చూపించాను. రాష్ట్రంలో అత్యధికంగా రూ.4500కోట్ల నిధులతో సాగు, తాగునీరు, పరిశ్రమల ఏర్పాటు, ఏడారీకరణ, విద్యుత్ సమస్యపై పరిస్కారంతో పాటు విద్య, వైద్యానికి అధిక ప్రాధ్యాన్యత ఇచ్చాను. ఈ ప్రాంత రూపురేఖలు మార్చటానికి శక్తివంచన లేకుండా పనిచేశాను. అందుకే నేడు డైర్యంగా మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నా, ఓ స్పష్టమైన దూరదృష్టి తో అభివృద్ధి ఎలా చేయాలో చూపించా. అప్పట్లో ఆగిపోయిన పనులు పూర్తికి మరో 5ఏళ్ళు అవకాశం ఇవ్వండని విజ్ఞప్తి. నా 5 ఏళ్లలోనే ఇంత చేసాను, నా ప్రత్యర్థి ఏమీ వెలగ బెట్టాడు. ఆయన 2004-2009 మధ్య ఎమ్మెల్యేగా, మరో 5 ఏళ్ళు దేఎమ్మెల్సీగా, నాలుగేళ్లు ఏఐసిసి అధ్యక్షుడిగా 14 ఏళ్ళు పనిచేశారు. ఆయన చెప్పుకోటానికి ఏమీలేదు. ఆయన చవట, ఓ దద్దమ్మా, ఆయనకు వేసే ఓటు నిష్ప్రయోజనమని ఆయన గుర్తు చేశారు. రాయదుర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు రాజకీయం అంటే ఏమిటో నేర్పిన గురువు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆయన బాటలోనే ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న తెలుగుదేశం పార్టీని ఆదరించాలి అన్నారు.



## పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జేసీ కేతన్ గార్గ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :**

బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ శనివారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన సదుపాయాలు లేకపోవడంతో స్థానిక మండలాధికారులపై ఆగ్రహం వ్యక్తపరిచారు. ఓటర్లకు సక్రమమైన వసతులు కల్పించలేదని మీతో ఎన్ని సమావేశాలు నిర్వహించిన మీరు నిర్లక్ష్యం వహించడం పద్ధతి కాదని సాయంకాలం లోపు తాను చెప్పిన విధంగా (నీటి వసతి, కరెంటు, టాయిలెట్స్) కచ్చితంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని ఆయన అధికారులకు తెలియజేశారు. ఓటర్లకు షామియానా, బాత్రూమ్స్, తాగునీరు అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అలాగే బిఎల్వోలకు సంబంధించిన నెంబర్లు తప్పుగా ఉండడంతో ఆయన బిఎల్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎల్ఓ నంబర్లు ఫోన్ చేసిన పని చేయకపోవడంతో వారికి వెంటనే మెమొలు ఇవ్వాలని మండలాధికారులను ఆదేశించారు.

సాయంత్రంలోపు వస్తానని ఓటర్లకు తాగునీరు వాష్ రూమ్ వెలుతురు కరెంటు షామియానాలు కచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరినాథ్ రావు, ఎంపీడీవో సుబ్బరాజు, ఏవో పృథ్వి సాగర్, ఎస్ఐ శివ, ఎంఈఓ హరికృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరా, ఈఓఆర్డి మాధవరెడ్డి, పిఆర్ ఏఈ సుధాకర్ విఆర్వోలు బిఎల్ఓ లుతదితరులు పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మోరెపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి కోసం శ్రమించే తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మన భూములు మన చేతుల్లో ఉండవని అలాంటి చీకటి జీవో అయిన ల్యాండ్ డీడ్ చట్టాన్ని తీసుకు వచ్చాడని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీవోను రద్దు చేస్తాడని తెలిపారు. ఇక్కడ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు నివారించేందుకు కృషి చేస్తానని, బీటీపీ కాలువతో పాటు కుందుర్పి బ్రాంచ్ కేనాల్ పూర్తి చేసి ఈ ప్రాంతంలోని అన్ని చెరువులకు నీళ్లిచ్చి ప్రజలకు మంచి చేస్తామని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తా, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆడుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కళ్యాణదుర్గం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.





## కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణని గెలిపించండి

### తమ ఓటుతో ఆదరించండి

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రజా మద్దతును అందించండి**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా పిలుపు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్ బాషా పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని రెండవ వార్డు, మూడవ వార్డు, పడమట గేరి, రామచంద్ర లాడ్జ్, మెయిన్ బజార్, నాగుల కట్ట, పాలస్టోర్ వీధి, బండ మస్జిద్, యాసీన్ వలీ దర్గా ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ముస్లింలకు సముచిత స్థానాన్ని కల్పించి వారికి రాజకీయంగా పదవులను కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ముస్లింలకు అండగా నిలవలేదన్నారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేసిందని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముస్లింలకు కనీసం మంత్రి పదవిని కూడా కేటాయించకుండా మోసం చేసిందన్నారు. ముస్లింల అభ్యున్నతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పర్యటించిన ఆయన వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్ల కాలంలో వారికి చేకూర్చిన లబ్ధి గురించి వారితో వివరించారు. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలను మార్చిన ఘనత తమ ప్రభుత్వాన్నిదని తెలిపారు. ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సేవలను అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దామని తెలిపారు. మరోసారి ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అభిమానులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం...

# నిర్భయంగా ఓటేయండి

### అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ విజ్ఞప్తి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

అనంతపురంలో కేంద్ర సాయుధ బలగాలచే, ఈరోజు ఫ్లాగ్ మార్చ్ ను నగర డీఎస్పీ టీవీవీ ప్రతాప్ నేతృత్వంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండీ ప్రారంభమై సుభాష్ రోడ్డు, సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ సర్కిల్, బసవన్నకట్ట, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండు, ఐదు లైట్ల కూడళి, వేణుగోపాల్ నగర్, చంద్ర హాస్పిటల్ సర్కిల్, శ్రీనివాసనగర్, రైల్వే స్టేషన్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి క్లాక్ టవర్ వరకు ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో కొనసాగిన కవాతు నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును అర్హులైన ప్రతీ ఒక్కరూ



వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పారదర్శక, ప్రశాంత ఎన్నికల నిర్వహణే మాలక్ష్యం అని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసికెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల వేళ... గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీసులతో సహకరించాలి అని తెలిపారు. సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీ కిశోర్, ప్రతాప్ రెడ్డి నారాయణరెడ్డి, సి.ఐ జయంత్ కుమార్ సింగ్ , ఇండియన్ రిజర్వ్ పోలీస్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు మరియు నగర పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా బందోబస్తు నిర్వహించాలి



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సార్వత్రిక ఎన్నికల జరుగు నిమిత్తం సిబ్బందికి ఏఆర్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, జిల్లా డిఎస్పి వెంక ట శివారెడ్డి శనివారం ఎన్నికల విధులను దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏ ఆర్ ఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది , బెటాలియన్ ఫోర్స్ వారికి పోలింగ్ కేంద్రాల నుంచి 200 మీటర్స్ దూరంలో వాహనాలు ఉంచాలన్నారు. ఓటు వేస్తున్న వ్యక్తికి ఓటు ఐడి కార్డ్ ప్రూఫ్ ఉన్న వారిని మాత్రమే అనుమతించాలాన్నారు. ఎన్నికల ఏజెంట్లకు ఐడి కార్డులు అలాగే పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఐడీ కార్డు ఉన్న వారిని మాత్రమే లోపలికి ప్రవేశం ఉంటుందని అన్నారు. జిల్లా డిఎస్పి వెంకట శివారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికలు ఇటువంటి గొడవలు అల్లర్లు లేకుండా జరిగేలా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోలీస్ శాఖ వారిని అడిషనల్ ఎస్పీ ఆదేశానుసారం పోలీస్ సిబ్బందికి ప్రజల పట్ల ఎలా ఉండాలో సూచించామన్నారు. ఈ కార్యక్రమం సింగనమల సిఐ శ్రీధర్, ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అస్మిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పాదయాత్ర

**- జెసి వీరాభిమాని మురళిమోహన్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** జేసీ అస్మిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తాడిపత్రి మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, జెసి వీరాభిమాని మురళి మోహన్ రెడ్డి టిడిపి కార్యకర్తలతో కలిసి శనివారం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర లో జైజేసీ, జై అశ్విత్ రెడ్డి, అస్మిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మురలి మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తన స్వగ్రామం పులి పొద్దుటూరు గ్రామం నుంచి ఆలూరు కోన రంగనాయకులు స్వామి కి పాదయాత్ర వెళుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుపుతున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా మే 13న జరగబోయే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డి అధిక మెజారిటీతో గెలవబోతున్నాడని తన కార్యకర్తలతో కలిసి ధీమ వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యమని ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నారాయణ రెడ్డి,పల్లె కొండా రెడ్డి, నాగముని రెడ్డి,మదూరు నాగేశ్వర రెడ్డి,పల్లె జగదీశ్వర్ రెడ్డి , రామచంద్ర రెడ్డి ,రంగస్వామి రెడ్డి,జుటూరు కేశవ రెడ్డి, జూటూరు ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి , షేక్షవాలి,ఓబులనారాయణ రెడ్డి , రహీమ్, ఫకృద్దిన్,పొలిమేర రామ్మోహన్ రెడ్డి,మాబు, హాజీవలి, మాస్తాన్,కుళ్ళాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో పలువురు టిడిపిలోకి చేరిక

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కోవెలకుంటపల్లిలో 10 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. శనివారం గ్రామంలో పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వారికి టిడిపి నాయకులు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తాము వైసీపీలో ఉన్నప్పటికీ తగిన గుర్తింపు లేదన్నారు. ఆ పార్టీలో ఉన్నంతసేపు నాయకుల ప్రవర్తన తోనే అవమానాల తోనూ బాధపడ్డామన్నారు. రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడూరు ఓబులేసు, అవార్డు కౌన్సిలర్ లక్ష్మీనరసమ్మ, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, రామకృష్ణ, నారప్ప,ఎన్. ఆంజనేయులు, శ్రీనివాసులు, ఓబులేసు, ప్రభాకర, కృష్ణమూర్తి, కేశవ, సాయి ప్రసాద్, శ్రీరంగప్ప, రామంజి, నాగేంద్ర తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఎన్నికల కమిషన్ కల్పించిన ఐటీ అప్లికేషన్లను వినియోగించుకోవాలి - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్.వి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వినోద్ కుమార్ సూచిం చారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం సాధారణ ఎన్నికలు - 2024 కు సంబంధించి ఈసీఐ ఐటి యాప్స్, ప్రీ పోల్ , పోల్ డే ఐటి అప్లికేషన్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు రెండు రోజుల సమయం ఉందని, పోలింగ్ రోజు ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ఈనెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్ కోసం అన్ని విధాలా సర్వసన్నద్ధంగా ఉన్నామన్నారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమీషన్ వారు ఐటీ అప్లికేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ రోజు అధికారులు ఎలాంటి యాప్ లను ఉపయోగిస్తారు, శనివారం 6 గంటల తర్వాత ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే సీ-విజిల్ యాప్, జిపిఎస్ ద్వారా సెక్టోరియల్ అధికారులను ఎలా ట్రాక్ చేస్తాము, పోలింగ్ పర్సనల్స్ ను ఎలా ట్రాక్ చేస్తాము, ఎలక్షన్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం ఆన్లైన్లో ఎలా చేస్తాము, కేవైసీ యాప్ లో అభ్యర్థుల వివరాలు, ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సువిధ యాప్, సక్ష్యం యాప్ లాంటి 21 యాప్ లు ఉపయోగిం చడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ ఏజెంట్ కు సంబంధించి ఏజెంట్ ఆ పోలింగ్ బూత్ లో ఓటరుగా ఉండక్కర్లేదని, చుట్టుపక్కల ఉన్న పోలింగ్ స్టేషన్లో ఉన్న వారైనా, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరుగా ఉన్నవారైనా పోలింగ్ ఏజెంట్ గా ఉండాలన్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి నియోజకవర్గానికి సంబంధం లేని వారిని వారు ఓటరుగా ఉన్న నియోజకవర్గానికి వెళ్ళమని చెబుతున్నామన్నారు. ఏజెంట్ నేరుగా పోలింగ్ బూత్ కి వెళతారని, అప్పుడు ఆర్ఓకి అందించిన స్పెసిఫిక్ సిగ్నేచర్ మ్యాచ్ అవుతుందా అని చూసుకొని కరెక్ట్ అని తేలిన తర్వాత ఏజెంట్ అని లోపలికి తీసుకొస్తారన్నారు. ఈ విషయమై ఎవరికైనా సందేహం ఉంటే సంబంధించిన రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ఐసి డిఐఓ రవిశంకర్ పాల్గొన్నారు.

## గత ఎన్నికలకు మించి పోలింగ్ అధికంగా నమోదు కావాలి

**- వెబ్ కెమెరాలు 79 శాతం ఏర్పాటు చేశాం - జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ఐదు సంవత్సరాల క్రితం జరిగిన పోలింగ్ కంటే ఈ ఎన్నికలలో అధికంగా నమోదు కావాలని, అందుకుగాను ఓటర్లు కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో 82 శాతం పోలింగ్ నమోదు అయిందని, ఎన్నికలలో ఇంకా అదనంగా పోలింగ్ జరగాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ ప్రచారం ముగిసిందని, పోటీలో ఉన్న అభ్యర్థులు గృహాలకు వెళ్లి బ్యాలెట్ పత్రాలు ఇచ్చి ప్రచారం చేసుకోవచ్చు అన్నారు. సత్య సాయి జిల్లాలో 1571 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి కేంద్రంలో పిఓ తో పాటు మరో ఐదు మంది సిబ్బంది ఉంటారన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించామని, నడవలేని వారికి 1200 వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. శనివారం ఉదయం నుంచి ఆయా నియోజకవర్గ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళతారన్నారు. సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు మాక్ పోల్ జరుగుతుందని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని మణుగూరు, లేపాక్షి మండలంలోని చోళ సముద్రం వద్ద ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1240 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 9 ప్రాంతాలలో నెట్వర్క్ సక్రమంగా లేదన్నారు. ఓటర్ కార్డు లేకపోతే 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని, ఎన్నికలకు సంబంధించి అధికారులు వాడుతున్న వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 14 అంతర్రాష్ట్ర సరిహద్దులలో, ఆరు జిల్లా సరిహద్దులలో చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, మరికొన్ని ప్రాంతాలలో అదనంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 2.35 కోట్ల నగదు తో పాటు ఎక్సైజ్ కేసులలో 15,140 లీటర్ల మద్యం ను సీజ్ చేయడం జరిగిందన్నారు. 958 మందిని అరెస్టు చేసి జిల్లాలో 11,729 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని, జిల్లాలో ఓటర్లు కానీ వారు వెంటనే జిల్లా నుంచి వెళ్లి పోవాలని, అన్ని ప్రాంతాలను విస్తృతంగా తనిఖీ చేస్తామన్నారు. సత్యసాయి జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్నవారు పక్క రాష్ట్రాల నుంచి వస్తే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, వారి వద్ద ఉన్న ఆధారాలు చూపించి రావాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల లోపు ప్రచారం నిర్వహించరాదని, పోలింగ్ కేంద్రాలలోకి ఎవరు సెల్ ఫోన్లు తీసుకువెళ్లకూడదన్నారు. వాహనాలను ఏర్పాటు చేసి ఓటర్లను తరలించరాదని, అభ్యర్థులకు సంబంధించిన బ్యానర్లు-పోస్టర్లు పోలింగ్ స్టేషన్ వద్ద ఉండరాదు అన్నారు. జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్‌బాల్ పోటీల్లో పతకంతో తిరిగి రావాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈనెల 14 నుండి 18 వరకు బెంగళూరులో జరిగే జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొనే శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సాఫ్ట్బాల్ క్రీడాకారులకు ఈరోజు ఎస్కే యూనివర్సిటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నందు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ మస్తాన్ రెడ్డి వైస్ ఛాన్సలర్,ఎస్కే యూనివర్సిటీ, అతిథులుగా శ్రీ శ్రీనివాసన్ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ,డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్కే యూనివర్సిటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శ్రీ మస్తాన్ రెడ్డి వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మస్తాన్ రెడ్డి వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ గత సంవత్సరం జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్బాల్ పోటీలలో తృతీయ స్థానం సాధించినదని ఇది యూనివర్సిటీ చరిత్రలో మొదటిసారి అని ఈనెల ఐదు నుండి 11 వరకు జరిగిన కోచింగ్ క్యాంపులో మీరు నేర్చుకున్న మెలకువలను ఆటలో ప్రదర్శించి జాతీయస్థాయిలో ఈ సంవత్సరం కూడా మన ఎస్కే యూనివర్సిటీ కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో తెలియపరచాలని క్రీడాకారులం దరికి క్రీడా శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ శ్రీనివాసన్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్కే యూనివర్సిటీ వారు మాట్లాడుతూ గత సంవత్సరం తృతీయ స్థానం మన యూనివర్సిటీ సాధించిందని యూనివర్సిటీ చరిత్రలో మొదటిసారి పతకం సాధించామని అలాగే ఈ సంవత్సరం కూడా ఖచ్చితంగా మొదటి స్థానంతో తిరిగి వస్తామని అలాంటి ప్రతిభ కలిగిన జట్టునే ఎంపిక చేశామని క్రీడాకారులందరూ సన్నాహక శిక్షణా శిబిరంలో కష్టపడి ప్రాక్టీస్ చేశారని కచ్చితంగా ఈ సంవత్సరం మొదటి స్థానంతో తిరిగి వస్తావని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణారెడ్డి మేనేజర్, శ్రీ వెంకటేశులు కోచ్ మరియు పి.ఈ.టి ఎస్కేయూ క్యాంపస్ స్కూల్, పృథ్వీరాజ్ అసిస్టెంట్ కోచ్ పాల్గొన్నారు.

ఎన్నికల

# ఏర్పాట్లు సర్వం సిద్ధం

- రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి ,ముదిగుబ్బ మండలాలలో ఈ నెల 13వ తేదీన నిర్వహించబడే ఎన్నికల పనులు సర్వం సిద్ధం చేయడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన పోలింగ్ బూతులలో కూర్చోను పోలింగ్ ఏజెంట్లు తమ నియామకములో గల ఫారం 10లో అన్ని విషయాలు భర్తీ చేసి, అభ్యర్థి గాని, ఎన్నికల ఏజెంట్ గాని తగిన వివరాలు సంతకాలతో నేరుగా ఆయా పోలింగ్ బూత్ పిఓలకు వెంటనే చేర్చాలని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలలో 290 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా పోలింగ్ బూతులకు పిఓలు ఏపీవోలు కూడా సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలకు సంబంధించిన ఈవీఎం, తదితర పరికరాలను శనివారం నాడు మార్కెట్ యార్డులో పోలీస్ బందోబస్తు నడుమ అన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించబడే ఎన్నికలు ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఉంటుందని, ఆయా సమయాలలో ఓటర్లు అందరూ కూడా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో ధర్మవరం టౌన్ లో 105 పోలింగ్ బూతులు, రూరల్ పరిధిలో 49, బత్తలపల్లి లో 42, తాడిమర్రిలో 32, ముదిగుబ్బలో 62 వెరసి 290 పోలింగ్ బూత్‌లు సర్వం సిద్ధం కావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లకు ధర్మవరంలోని మార్కెట్ యార్డ్ ద్వారా పిఓ అండ్ ఏపీవో అధికారులకు ఎన్నికల సామాగ్రిని, పోలీస్ పహారా నడుమ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు కార్డుతో మీకు కేటాయించిన పోలింగ్ బూతులందు తమ ఓటును వేయాలని వారు తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు ముందుగానే మీ పోలింగ్ బూత్ కేంద్రాలను తెలుసుకొని ఉంటే మంచిదని తెలిపారు. ఎన్నికలను సజావుగా అందరి సహాయ సహకారాలతో నిర్వహిస్తామని తెలిపారు.

# 11 మందిపై హత్యాయత్నం కేసు నమోదు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేట ప్రాంతానికి చెందిన టీడీపీ మాజీ కౌన్సిలర్ మాధన ఉమామహేశ్వరి కుటుంబసభ్యుల పైమారణాయు దాలతో దాడి చేసిన ఘటనకు సంబంధించి టూటౌన్ పోలీసులు పలువురిపై కేసు నమోదుచేశారు. ఈ కేసులో బడన్నపల్లి కేశవరెడ్డితో పాటు మరో 10 మందిపై 307, 324, 354 సెక్షన్లకింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి మాజీ కౌన్సిలర్ మాధన మహేశ్వరి ఆమె భర్త సుబ్బయ్య, కుమారులు దివాకర్, గణేష్లపై కేశవరెడ్డి, ఆయన అనుచరులు దాడిచేసి తీవ్రంగా కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు నిందితులపై టూటౌన్ పోలీసుస్టేషన్లో కేసులు నమోదయ్యాయి.



**పరామర్శించిన బీకే పార్థ:** టిడిపి మాజీ కౌన్సిలర్ మాధన మహేశ్వరి కుటుంబ సభ్యులపై దాడి చేయగా శనివారం టిడిపి ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి ధర్మారం చేరుకొని బాధితులను పరామర్శించారు. అధైర్య పడవద్దని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఉమామహేశ్వరి ఆమె భర్త మాదన సుబ్బయ్య కుమారులకు ఆయన ధైర్యం చెప్పారు. పార్థ వెంట చేనేత ప్రముఖ నాయకులు సంధా రాఘవ, పరిచే సుధాకర్, కొత్తపేట ఆది తదితరులు పాల్గొన్నారు

ఇండియా కూటమి

# గెలుపు దేశానికి రక్షణ

-విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపిని ఓడించండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వజ్జల మల్లికార్జున పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ రక్షణ పట్ల, రైతాంగానే ఆదుకొనుట లోను, పేదలను ప్రోత్సహించే వాటిలోనూ, శ్రామికులను ఆదుకోవడంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద ఎత్తున విఫలం చెందాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఎన్డీఏ ప్రభుత్వం పై విమర్శలు కురిపించారు. శనివారం అనంతపురం నగరంలో సిపిఐ ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ ర్యాలీకి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇండియా కూటమి గెలవడం దేశానికి రక్షణగా నిలుస్తుందని, లౌకిక వాదంతో దేశ పరిపాలన సాగిస్తుందని, దేశ ప్రజలకు ఇండియా కూటమి తరపున హామీ ఇచ్చారు. దేశ ప్రధాని తన పది సంవత్సరాల పాలనలో మత విద్వేషాలను రెచ్చగొట్టడం, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలనే దుష్ట పాలన సాగించిందని రామకృష్ణ ఆరోపించారు. ఏ రకంగానైనా సరే అధికారాన్ని చేజిక్కించుకోవాలని వారి ప్రయత్నాలు ఉన్నప్పటికీ ఇంతవరకు జరిగిన మూడు దఫాల ఎన్నికల్లో ఎన్డీఏకు ఎదురుగాలి వీచిందనే విషయం వారికి అర్థమైందన్నారు. ఇదివరకు జరిగిన మూడు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమిని ఆదరించారనే విషయం ఎన్డీయేకు స్పష్టమైందన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది కనుక మన ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం ద్వారా వచ్చిన రిజర్వేషన్లు రద్దు కాకుండా ఉండాలంటే ఇండియా కూటమి అధికార పీఠాన్ని చేజిక్కించు కోవాలన్నారు. ఎన్డీయే కూటమికి దేశంలోనే ముస్లింలు, క్రైస్తవులు, పేదలు, రైతులు, కార్మికులు దూరమయ్యారనే విషయాన్ని ప్రధానికి అర్థమైంది అన్నారు. ఎన్నికల ఓటింగ్ సమయం దగ్గరలో వుందని ప్రజలు మరింత జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. రాష్ట్ర ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఏమిటంటే జగన్, చంద్రబాబు ఇద్దరిలోఎవరికి ఓటు వేసినా మోడీకి వేసినట్లేనని ఇది వాస్తవాన్ని ప్రజలందరూ గుర్తించాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు వి. మల్లికార్జున, జాఫర్ లు పాల్గొన్నారు.

అనంతపురంలో

# రాత్రి వేళ ముమ్మర తనిఖీలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** పోలింగ్ సమీపిస్తుండటంతో అనంతపురం నగర పోలీసులు జిల్లా కేంద్రంలో తనిఖీలు విస్తృతం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో నిన్న రాత్రి నిరవధిక తనిఖీలు కొనసాగాయి. అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులు, కూడళ్ళు, కాలనీలు, శివారు ప్రాంతాలలో వాహనాలను చెకింగ్ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, లిక్కర్, ఎన్నికల తాయిలాలకు సంబంధించిన సామాగ్రి అక్రమ రవాణా చేయకుండా నియంత్రించారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించి అనుమానితులను మరియు వారు తీసుకెళ్తున్న లగేజీ బ్యాగులను లోతుగా చెక్ చేశారు. ఈ తనిఖీలలో సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణికిశోర్, ప్రతాప్ రెడ్డి మరియు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీసులు పాల్గొన్నారు.



జగన్ పాలనలోనే

# ఎస్సి, ఎస్టీ, పేదప్రజల అభివృద్ధి

- డాక్టర్ గంగాధరప్ప

**ధర్మవరం, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా మాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా లో ధర్మవరం నియోజకవర్గం, పుట్టపర్తి నియోజకవర్గం, కదిరి నియోజకవర్గం, వైసీపీ మ్మెల్యే అభ్యర్థులను కలిసిన మాల సంఘాల ఐక్యా వేదిక అధ్యక్షులు గంగాధరప్ప మద్దతుతో వైసీపీ తరుపుననియోజకవర్గాల్లో నేడు ప్రచారం లో పాల్గొని వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు గురించి ప్రజలకి వివరిస్తూ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలకు పథకాల ద్వారా ఎంతో మేలు చేసారన్నారు. అలాగే ధర్మారంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరం లో అభివృద్ధి పనులు చేశారు అని ప్రజలకు తెలుపుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు ప్రతి ఇంటికి వైసిపి పార్టీ ద్వారా పథకాలు అందింటే వెంకట్రాం రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు మరియు అక్కడి నుంచి పుట్టపర్తి నియోజకవర్గంలో శ్రీధర్ రెడ్డి ని కలిసి పుట్టపర్తిలో ప్రచారంలో పాల్గొన్నారు, టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే రఘునాథ్ రెడ్డి మాటలు, చంద్రబాబు నాయుడు గారి మాటలు నమ్మొద్దు అని తెలిపారు. టిడిపి పార్టీ పథకాలు వట్టి బూటకమే అని ప్రజలకు ఏదో ఒకటి చెప్పి అధికారంలోకి రావాలని చూస్తున్నారని కాబట్టి ఆయన మాటలు నమ్మి ఓటు వేయొద్దండని గంగాధరప్ప తెలిపారు రాష్ట్రం బాగుపడాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటే వైసిపి కి ఓటు వేసి దుద్దుకుంట శీధర్ రెడ్డిని గెలిపించాలని పుట్టపర్తి ప్రజలకు ప్రచార భాగంగా తెలియజేశారు.

ఆత్మీయ పలకరింపులతో

# చివరి రోజు పరిటాల కోడళ్ల ప్రచారం..



**రామగిరి మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారంలో చివరి రోజు పరిటాల కోడళ్లు చురుగ్గా ప్రచారం చేశారు. తమ స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల సునీతమ్మ గారితోపాటు పెద్ద కోడలు పరిటాల జ్ఞాన, అలాగే కొండాపురం పంచాయతీలో చిన్న కోడలు పరిటాల తేజశ్విలు ప్రచారం చేశారు. ఏ ఇంట చూసినా.. తోబుట్టువులా, సొంత మనిషిలా ఆదరించారు. దాదాపు గ్రామాల్లో ప్రజలంతా తమ ఇంటిలోపలికి వచ్చే వరకు వదిలేదే లేదంటూ వారిపై ప్రేమ చూపించారు. మీరు ఓటు ఎందుకు అడుగుతారు.. మాకు మీరు చెప్పే పని లేదని.. సైకిల్ గుర్తు, పరిటాల కుటుంబం మా గుండెల్లో ఉందన్నారు. చివరి రోజు.. ఎన్నికల ప్రచారంలా కాకుండా ఆత్మీయ పలకరింపులా పర్యటన సాగింది. ఎక్కడ చూసినా ప్రజలంతా విక్టరీ సింబల్ చూపిస్తూ.. మనం గెలవబోతున్నామని సంకేతం ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి.. పరిటాల కోడళ్లు సంతోషం వ్యక్తం చేశారు. మాపై ప్రజలు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ మరువలేమని వారు అన్నారు.

# వైసీపీ నాయకుల దాడి సమంజసం కాదు - జయశ్రీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైసీపీ నాయకుల దౌర్జన్యానికి అడ్డు, అదుపు లేకుండా పోతోందని, పట్టణములోని కొత్తపేటలో టిడిపికి చెందిన మాజీ కౌన్సిలర్ మాదన మహేశ్వరి కుటుంబ సభ్యులపై శుక్రవారం రాత్రి మారనాయుధాలతో దాడి చేయడం నానా దుర్భాషలాడడం సమంజసం కాదని చేనేత మహిళ నాయకురాలు, తొగట వీర క్షత్రియ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి భర్త కేశవరెడ్డి మరికొందరు వాగ్వివాదానికి దిగడం, దుర్భాషలాడడం ఆగ్రహంతో ఊగిపోయిన వారు మారణాయుధాలతో సుబ్బయ్యతో పాటు అతని భార్య మాదన మహేశ్వరి, కుమారులు దివాకర్, గణేష్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దారుణం అని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సత్య కుమార్ యాదవ్‌తో పాటు పరిటాల శ్రీరామ్ వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగిందని తెలిపారు. కేతిరెడ్డి ఓటమి భయం పట్టుకొని దాడులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రజా క్షేత్రంలో ప్రజాబలంతో గెలవాలి తప్ప ఇలా దాడులు చేయడం పలికారు. ఇప్పటికైనా పోలీసులు దాడుల చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, గెలుపు కోసం ప్రచారం




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నీ రెండవసారి గెలిపిం చాలని శనివారం శ్రీ కృష్ణదేవరాయ యూని వర్సిటీ పాలక మండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్ కొండక మర్లలో ఎగువ ఎస్సీ కాలనీ, తండాలలో ఇంటింటా ప్రచారం చేపట్టా రు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా అందరికీ అందాలంటే మరొక మారు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని, పార్లమెంట్ సభ్య రాలు శాంతమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, రమణ, అంజనప్ప, తో పాటు సతీష్ కుమార్ రెడ్డి, బాబ్జాన్, మాజీ సర్పంచ్ మారిన్న, మృత్యుంజయరావు, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## కొట్లపల్లి ఎస్సీ కాలనీవాసులు టిడిపిలో చేరిక



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి ఎస్సీ కాలనీలో పలువురు పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. శుక్రవారం పల్లె రఘునాథ్ రెడ్డి కొట్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం లో భాగంగా ఎస్సీ కాలనీకి చెందిన నిడిమామిడప్ప, వెంకట రాముడు, వెంకటేష్, భరత్, అజయ్, ప్రసాద్, ప్రశాంత్, సూర్యనారాయణ ,బాబు, వైఎస్ఆర్సిపి నుండి టిడిపి లోకి చేరారు. వీరిని పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో మీకు సముచిత స్థానం లభిస్తుందని ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ ఎల్లప్పుడు మీకు అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కొట్లపల్లి తెలుగుదేశం నాయకులు కంసల నారాయణస్వామి, జగన్, మాజీ డీలర్ నరసింహులు, నేత మప్ప, రామాంజి , రామయ్య, మాజీ సర్పంచ్ రామ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, పెద్దప్పయ్య, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని జొన్నల కొత్తపల్లి రాళ్ల అనంతపురం మార్గమధ్యలో శనివారం ఉదయం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంలో వెళ్తున్న రఫీ (40)ని కారు ఢీకొన డంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద సిగరెయ్యకు చెందిన రఫీ చికెన్ సెంటర్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తు న్నాడని, శనివారం జొన్నల కొత్తపల్లి నుండి చికెన్ తీసుకొని వస్తుండగా రాళ్ల అనంతపురం సమీపాన వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలై మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కొడుకు ఉన్నారన్నారు.

## తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిస్ మగ్బుల్ అహ్మద్ గెలుపు కోసం ఆయన తనయుడు బిస్.అఖి ల్ మండల పరిధిలోని పులిమివాండ్ల పల్లిలో ప్రచారం నిర్వహిం చారు.యువ నాయ. కులు దాదేం నారా యణ రెడ్డి, దాదేం లోకు సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పులమాలలు వేసి ఘనంగా సన్మానిం చారు. బిస్ అఖిల్ ఇంటింటా కర పత్రాలు అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయా లని అభ్యర్థిం చారు. అఖిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటు పడు తున్నారని, కృష్ణా జలాలను హంద్రీ నీవా కాలువల ద్వారా రైతున్నలకు చేర్చిన ఘనత మన జగన న్నదని, సంక్షేమ ప్రదాత ప్రజల గుం డెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి ఇంటింటా సంతో షాలు నింపిన జగనన్న ను మల్లి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేపించాలని కోరారు. కార్యక్రమంలో చిన్నారెడ్డి, సాయి, రంగా రెడ్డి, సుహెల్, రంజిత్, ఆంజనే యులు, సుబ్బి రెడ్డి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## పల్లె సింధూర రెడ్డిని గెలిపించండి : మాజీ మంత్రి పల్లె



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : పుట్టపర్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డిని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించా లని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొ న్నారు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, కొండ కమర్ల పంచాయతీలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు ఎద్దుల ప్రమోద్ రెడ్డి, నాయకులు పల్లె సింధూర రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లె రఘునాథ రెడ్డి మాట్లా డుతూ పుట్టపర్తిలో వైసిపి ఓటిమి ఖాయ మని, అందుకే పల్లె సింధూర రెడ్డిని గెలి పించాలని కోరారు. ప్రజా సేవ కోసం నేను, నా కుటుంబ సభ్యులు నిరంతరం అందుబా టులో ఉంటామన్నారు. కూటమి ప్రభు త్వం ఏర్పడితే చంద్ర బాబు చంద్రబాబు రాష్ట్రాన్ని చక్కదిద్దుతాడని, అందరూ కలసికట్టుగా 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైకాపా అపద్ధపు హామీలకు నమ్మి ఓటు వేయవద్దని, ఒకసారి ఓటు వేసినందుకు, రాష్ట్ర అభివృద్ధి నాశ నం అయిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి కావడం అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, నాయకులు ఆర్ఎంపీ జాకీర్, శంకర, మాజీ సర్పంచ్ పొగాకు షఫీ, ఎస్సీ సెల్ నాయకులు రామంజి, రాజారెడ్డి, గంగాద్రి, చిన్న రాయుడు, అంజనప్ప చవట కిష్టయ్య, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, తోపాటు టిడిపి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకై ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగాలి

**– కదిరి ఎమ్మెల్యేగా బిఎస్ మక్బూల్ ను గెలిపిస్తే ఆదర్శ నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తారు**

**– 13న జరిగే పోలింగ్‌లో అభివృద్ధికి పట్టం కట్టండి – వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, సమీర్‌ఖాన్ పిలుపు**





కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం 33 సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని.. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, కదిరి ఎమ్మెల్యేగా పిఎస్ మక్బూల్ అహ్మద్ ను గెలిపిం చాలని కదిరికి చెందిన వైసిపి మైనార్టీ నాయ కులు అంజాద్ ఖాన్, సమీర్ ఖాన్ లు పిలు పునిచ్చారు. సందర్భం గా వారు మాట్లాడు తూ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ బరిలో నిలిచిన బిఎస్ మక్బు ల్ అహ్మద్ భారీ మెజార్టీ తో గెలిపించడం వల్ల పట్టణ అభివృద్ధితో పాటు నియోజకవర్గాన్ని ఆదర్శవంత నియోజకవర్గంగా చేస్తారని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన మేనిఫె స్టోలో మరింత మెరుగ్గా సంక్షేమ పథకాలను ఇస్తామని పేర్కొనడం జరిగింద న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఆ వర్గాల పిల్లలకు విద్య వైద్య రంగంలో మెరుగైన వసతులను కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వం బడిలోనూ ఇంగ్లీష్ విద్య బోధించడం జరుగుతుందని తెలిపారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ సైతం ప్రజల అభివృద్ధి, సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్నారని, మళ్ళీ వైసిపి ప్రభుత్వం రాగానే చేపట్టాల్సిన అభివృద్ధిపై ఇప్పటికే నివేదికల సైతం తయారు చేసుకున్నట్లు పేర్కొన్నారు.చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో లోని ఏ ఒక్క హామీ కూడా అమలయ్యే పరిస్థితి లేదని ప్రజలను మోసం చేయడానికి మోసపూరిత హామీల తో వస్తున్నారని విమర్శించారు. చంద్రబాబును, ఎన్డీఏ కూటమిని ప్రజలందరూ తిరస్కరించాలని వారు పిలుపు నిచ్చారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రతి ఒక్క సంక్షేమం పథకం ఆగిపోతుందని వారు వాపోయారు. మళ్లీ వైసీపీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైయ స్సార్సిపి అధికారం లోకి తీసుకురావడానికి కృషి చేయాలని, అలాగే 13న జరిగే ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యేగా పోటీ పనిలో ఉన్న బిఎస్ మక్బూల్ అహ్మద్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని ఇరువురు నాయకులు అభ్యర్థించారు.

## కూటమి అధికారంలోకి వస్తే భవిష్యత్తు బ్రహ్మాండం



తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు బ్రహ్మాండంగా ఉంటుందని బిజెపి రాష్ట్ర నాయకులు ముక్తియార్ భాష పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి,పెద్దపల్లి బాబేనాయక్ తండ, గొల్లోల్లపల్లి, గుర్రం బై లు గ్రామాలలో తెలు గుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటిం టా తిరుగుతూ ఓటర్ల ను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఏర్పా టుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయ న కోరారు. రాష్ట్రంలో అవినీతి పాలనను ప్రతి ఒక్కరు గ్రహించి రాష్ట్రంలో ప్రభుత్వం మారే విధంగా సహక రించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు సము చిత న్యాయం జరిగేలా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. నిరు ద్యోగ యువతకు అధికంగా ఉద్యోగాలు వచ్చే విధంగా మహి ళలకు ఆర్థిక సలాబన కలిగే విధంగా అనేక పథకాలు రూపకల్పన చేశారన్నారు. రైతన్న లకు పెట్టుబడి సహాయంగా 20వేల రూపాయల అందిం చడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అమరావతి రాజధాని నిర్మాణం కూటమి ప్రభుత్వ చర్యలు చేపడుతుం దన్నారు. రాజధాని లేని రాష్ట్రం దేశంలోనే ఎక్కడా లేదని దుర్మా ర్గమైన ఆలోచనతో జగన్ రాజధాని లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి రాజధానిగా కొనసాగిం చేందుకు ఏర్పాటు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరి నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరమణ, రమణ నాయక్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకురాలు వైసీపీలో చేరిక

కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో కరుడుగట్టిన నాయకు రాలుగా ముద్రపడిన పట్రా సుబ్బమ్మ శనివారం వైఎస్ఆర్సిపి లోకి చేరారు. కదిరి రూరల్ మండలం లోని కుమ్మరవాండ్లపల్లిలో వైఎస్ఆ ర్సిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్ అమ్మ బత్తల చంద్రమ్మ ఆమె కు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. సుబ్బమ్మకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు.



# నిష్పక్షపాతంగా సేవలు అందించండి..

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ - పోలింగు రోజున క్యూలైన్ మెయింటేనెన్ విధుల్లో పాల్గొంటున్న మాజీ సైనికులు, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి వలంటీర్లతో సమావేశం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సేవాభావంతో నిష్పక్షపాతంగా వ్యవహరించి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపునిచ్చారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే ప్రజాస్వామ్య పండుగలో సేవలు అందించే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని కోరారు. శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ...పోలింగు రోజున క్యూలైన్ మెయింటేనెన్ విధుల్లో పాల్గొంటున్న మాజీ సైనికులు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి వలంటీర్లకు శిక్షణనిచ్చారు. ముఖ్య అతిథిగా ఎస్పీ గారు పాల్గొని పోలింగు రోజున వీరు అందించాల్సిన సేవలుపై దిశానిర్ధేశం చేశారు. ఈనెల 13 వ తేదీన జిల్లాలో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ రోజున సేవలు అందించేందుకు జిల్లాలో 15




మంది మాజీ సైనికులు... జెఎన్టీయు, ఎస్కేయులకు సంబంధించిన 376 మంది ఎన్ఎస్ ఎస్, 49 మంది ఎన్ సి సి వలంటీర్లను మొత్తం 440 మంది స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు (ఎస్పీఓ) లుగా తీసుకుని పోలింగ్ రోజున ఓటర్ల క్యూ మెయింటేన్ విధులకు పంపుతున్నారు. ఓటర్ల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి క్యూలైన్ మెయింటేనేన్ చేయాలని... వృద్ధులు, దివ్యాంగులకు సహాయప డాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, ఎన్ సి సి సుబేదార్ రాజేష్ సింగ్, సి.ఐ లు ఇందిర, విశ్వనాథచౌదరి, సంజీవ్ కుమార్, పాల్గొన్నారు.

# చివరి రోజు కూడా ఆగని వలసలు..

**- వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేసిన వలసలు - వైసీపీలో ఇంకా ఉన్నవారంతా అసంతృప్తిగానే ఉన్నారు**

**- ఓటు రూపంలోనే బుద్ధి చెప్పాలని పరిటాల సునీత పిలుపు**

రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో చివరి రోజు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు ఆగలేదు. ఆ పార్టీకి షాక్ ఇస్తూ చివరి రోజు కూడా చాలా మంది టీడీపీ కండువాలు కప్పుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి, నామాల, రామగిరి మండలం ముత్యాలంపల్లి, కనగానపల్లి మండలం, నరసంపల్లి, ఆత్మకూరు మండలం, పాపంపల్లి గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీ ఎంత పతనావస్థకు చేరుకుందని చెప్పడానికి ఈ వలసలే నిదర్శనమన్నారు.

ఇప్పటికే వేల మంది ఆ పార్టీ నుంచి టీడీపీలోకి వచ్చారన్నారు. ఇంకా అక్కడ ఉన్న వారు కూడా అసంతృప్తితోనే ఉన్నారు. వారు మా పార్టీలోకి



రాకపోయినా.. ఎన్నికల్లో ఓటు ద్వారా ఎమ్మెల్యే సోదరులకు బుద్ధి చెప్తారని సునీత అన్నారు.

# అనంత వైద్య కళాశాలలో 112కు చేరిన పీజీ సీట్లు

**- వైద్యుల సమిష్టి కృషి దీనికి కారణం - అనంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం వైద్య కళాశాలలోని జనరల్ మెడిసిన్ డిపార్ట్మెంట్ కు కొత్తగా 4 పీజీ సీట్లు, ఆర్థోపెడిక్స్ కు నాలుగు పీజీ సీట్లు నేషనల్ మెడికల్ కమిషన్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. జాతీయ వైద్య మండలి పిజి సీట్ల కొరకు నిర్వహించిన ఇన్స్పెక్షన్ లో అనంత వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల నాణ్యత ప్రమాణాలు అత్యంత బాగుండడంతో ఇదివరకు ఉన్న జనరల్ మెడిసిన్ లోని ఐదు పీజీ సీట్లకు మరొక నాలుగు సీట్లను కలిపి మొత్తం తొమ్మిది పీజీ సీట్లను, ఆర్థోపెడిక్స్ డిపార్ట్మెంట్లో ఇదివరకు ఉన్న మూడు పీజీ సీట్లను ఏడు పీజీ సీట్లకు పెంచడంతో ఇదివరకు ఉన్న 104 పీజీ సీట్లుకు 8 పి జి సీట్లు పెరగడంతో 112 సీట్లకు చేరుకున్నాయి. గైనకాలజీ డిపార్ట్మెంట్లో ఇదివరకు తీసివేసిన రెండు పీజీ సీట్లను తిరిగి మంజూరు చేయడం తో గైనకాలజీ పీజీ సీట్లు యధావిధిగా 12 సీట్లకు చేరుకున్నాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వేంకటేశ్వర రావు, జనరల్ మెడిసిన్



ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ భీమసేనాచారి, ఆర్థోపెడిక్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఆత్మారాం, గైనకాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ శంషాద్ బేగంలు వారి సిబ్బంది సహకారంతో పిజి సీట్లు పెరగడం జరిగిందని, వారందరి కృషి అభినందనీయం అని తెలిపారు. అలాగే ఇంకా రావాల్సిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగానికి ఎంసి హెచ్ సీట్లు, పల్మనాలజీ విభాగానికి ఎండి పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు కొరకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు నేషనల్ మెడికల్ కమిషన్ బృందంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని, రానున్న రోజుల్లో ఆ రెండు విభాగాలకు కూడా సీట్లు మంజూరు అవుతాయని ఆశాభావాన్ని మెడికల్ కళా శాల ఎన్ఎంసి బృందం సభ్యులు డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్ దిన్ కుమార్, డాక్టర్ బసిరెడ్డి ప్రవీణ, డాక్టర్ బి ఎంఎస్ ప్రసాద్ తదితరులు తెలిపారు. పీజీ సీట్ల పెరుగుదలలో ప్రిన్సిపాల్ , సూపరిం టెండెంట్ గారి సహకారాలు, సూచనలు చాలా ఉపయోగపడ్డాయని ఎన్ఎంసి మెడికల్ కళాశాల బృందం తెలిపింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు ఛాంబర్లో కేకును కోసి ప్రొఫెసర్లు డాక్టర్లతో సంతోషాన్ని పంచుకున్నారు. సంవత్సరానికి 112 మంది చొప్పున మూడు సంవత్సరాలలో 336 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు అనంత జిల్లాలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించనున్నారని ప్రిన్సిపాల్ హర్షం వెలిబుచ్చారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా కృషి చేద్దాం

**- ఏ.ఆర్ అదనపు ఎస్పీ, అనంతపురం రూరల్ డీఎస్పీలు**

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాప్తాడు, శింగనమలలో సెక్టార్ పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం**

**- పోలింగ్ రోజు ఏమి చేయాలో దిశానిర్ధేశం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అంకితభావంతో పని చేసి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా కృషి చేద్దామని ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి శివారెడ్డిలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రాప్తాడు, శింగనమలల్లో సెక్టార్ పోలీసు అధికారులు/ రూట్ ఆఫీసర్లు మరియు సిబ్బందితో ఈరోజు సమావేశం నిర్వహించారు. ఈనెల 13 వ తేదీన జరిగే పోలింగ్ రోజు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశానిర్ధేశం చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని... పోలింగ్ కేంద్రాల వద్ద ప్రిసైడింగ్ అధికారుల అనుమతి మేరకు నడుచుకోవాలని, క్యూ మెయింటేనెన్స్, ఓటర్లతో మర్యాదగా వ్యవహరించడం, తదితర విషయాలపై సూచనలు చేశారు. శింగనమలలో జరిగిన సమావేశంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ, డీఎస్పీలతో పాటు శింగనమల, పుట్లూరు, బుక్కరాయసముద్రం సి.ఐ లు శ్రీధర్ రాజు, సుబ్రమణ్యం, వెంకటేశులు... రాప్తాడులో జరిగిన సమావేశంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ, డీఎస్పీలతో పాటు రాప్తాడు, ఇటుకలపల్లి సి.ఐ లు మునిస్వామి, నరేంద్రరెడ్డిలు పాల్గొన్నారు.





# ఆర్థో పీజీ సీట్లు పెరగడం హర్షనీయం

## ఆర్థో విభాగం హెచ్ఓడి డాక్టర్ ఆత్మారాం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఆర్థో విభాగంలో పీజీ సీట్లు పెరగడం చాలా గర్వకారణం హర్షనీయమని ప్రభుత్వ మెడికల్ కళాశాల సర్వజన ఆసుపత్రి ఆర్థోవిభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఆత్మారాం పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆయన ప్రత్యేక మీడియా సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు లను ప్రత్యేకంగా సన్మానించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఆర్థోవిభాగానికి సంబంధించి పీజీ సీట్లు పెరగడం లో వారు చూపిన చొరవ ప్రత్యేకమైనదని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ సందర్శించిన నేపథ్యంలో ఆర్థోవిభాగంలో ఉన్న వసతుల గురించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని ఇందులో వారి కృషి ఎనలేని కొనియాడారు. వారితో పాటు ప్రభుత్వ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ నవీన్, డాక్టర్ షారోన్ సోనియాలు ప్రత్యేకంగా చొరవ చూపారన్నారు. ఎన్ఎంసి సభ్యులైన డాక్టర్ శ్యామ్ డాక్టర్ పద్మ శ్రావణి ల నేతృత్వంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సందర్శించిన నేపథ్యంలో వారు పీజీ సీట్లకు పూర్తిస్థాయి సుముకుతను తెలపడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా వారు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోవిభాగం వైద్యులు డాక్టర్ మొహమ్మద్ గౌస్, మెడిసిన్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ భీమ్సేన్ ఆచారి, పాల్గొన్నారు.